RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 137 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం,నవంబర్,20,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 137 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday,November,20,2025 | PAGES : 8 RS : 4/- |




## సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శం: ప్రధాని మోదీ

**పుట్టపర్తి,తెలంగాణ దిశ :**శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు. హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం 'వసుధైవ కుటుంబం' అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్" అనే ఆయన సందేశం అజరామరమని, బాబాభౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసా గిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాల కు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు.








భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై

## త్వరలో శుభవార్త

- ఒప్పందం న్యాయంగా, సమతుల్యంగా ఉండాలన్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్

ఢిల్లీ,: భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకుంటున్నాయి. ఒప్పందం న్యాయంగా, సమానంగా, సమతుల్యంగా కుదిరిన వెంటనే శుభవార్త వెలువడుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సూచనప్రాయంగా వెల్లడించారు. ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన ఆర్థిక సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందంలో భారత రైతులు, మత్స్యకారులు, చిన్న పరిశ్రమల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తామని గోయల్ స్పష్టం చేశారు. "మన దేశ ప్రయోజనాలను కాపాడుకోవాలి. రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన, సమానమైన పరిష్కారం లభించినప్పుడు మెరుగైన ఫలితాలు వస్తాయి. అప్పుడు మీరు శుభవార్త వింటారు" అని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇప్పటికే ఆరు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయని గోయల్ తెలిపారు..




మహిళల హక్కుల బలోపేతానికి

## కృషి

రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నఈరౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లా డుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపు మాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు.



## పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

చెన్నై,నవంబర్19 : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడు లోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.



రాష్ట్రంలో పెరుగుతున్న

## చలితీవ్రత

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీ నికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది.

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఊహించని ఓటమిని ఎదుర్కొంది.. ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి మొదలుపెడితే పోలింగ్ వరకు గులాబీ పార్టీ అన్ని శక్తులను ఉపయోగించింది. ప్రచారాన్ని కొత్త విధంగా కొనసాగించింది. విమర్శలు చేయడంలో.. ప్రభుత్వ విధానాలను ఎండబెట్టడంలో విభిన్నమైన ధోరణి ప్రదర్శించింది.. అయినప్పటికీ చివరి దశలో వెనుకంజ వేసి ఓటమిపాలైంది.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం మొత్తం కూడా కాలికి బలపం కట్టుకుని తిరిగారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు ప్రచార పర్వంలో ముందుండి నడిచారు.. పోలింగ్ చివరి వరకు కూడా నిత్యం పర్యవేక్షించారు. తద్వారా చేయి జారిపోయిందనుకున్న జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకున్నారు. వాస్తవానికి ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు లేదు. 2009లో పిజిఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి గెలిచిన తర్వాత.. దాదాపు16 సంవత్సరాల వరకు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవలేదు.. అయితే ఇక్కడ ఈసారి మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ వినూత్నంగా ప్రచారం చేసి అద్భుతమైన గెలుపును సాధించుకున్నారు.




## ఇక గులాబీకి కొత్త నాయకత్వం

**హుజురాబాద్,తెలంగాణ దిశ :** అడవుల్లో ఉద్యమం పేరుతో పోరాడుతున్న అయా యకులైన నక్సలైట్ల చావులకు సోకాల్డ్.. అర్బన్ నక్సలైట్లే కారణ మంటూ కేంద్రం హెూం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఉద్యమం పేరుతో వారిని రెచ్చగొడుతూ వాళ్ల చావులకు కారణమవుతున్నారని ధ్వజమెత్తారు. పోరాటం వాళ్లు చేస్తుంటే.. పదవులు మాత్రం అర్బన్ నక్సలైట్లు అనుభవిస్తున్నది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లు ఎన్‌కౌంటర్ల చనిపోతే వాళ్ల భార్య, భర్త, తల్లిదండ్రుల గుండె కోత వీళ్లకేం తెలుసంటూ మండిపడ్డారు. ప్రభుత్వవ్యతిరేక విధానాలకు సోకాల్డ్, అర్బన్ నక్సలైట్లు ఎందుకు గొంతెంతడం లేదంటూ ప్రశ్నించారు. ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదంటూ నిలదీశారు.




## నక్సల్స్ అమాయకులు

- వాళ్ల చావులకు అర్బన్ నక్సల్సే కారకులు
- ఉద్యమం పేరుతో వారిని రెచ్చగొడుతున్నారు
- పోరాటం వారిదైతే.. వీళ్లు పదువులు అనుభవిస్తున్నారు..!
- నక్సలైట్ల తల్లిదండ్రులు, భార్య, భర్తల గుండె కోత మీకేం తెలుసు?
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అర్బన్ నక్సలైట్లు వ్యతిరేకం కాదా?
- నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వాళ్లు కూడా నేరస్థులే
- అమిత్ షా మాటంటే మాటే.. మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాం
- హుజూరాబాద్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

# విజయవంతంగా పద్మశాలి కార్తీకమాస వన భోజన మహోత్సవం

**- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ**






**కుత్బుల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారం డివిజన్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వన భోజన మహోత్సవానికి సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయనను నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపుకునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతామని అన్నారు. సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి సత్యనారాయణ అన్నారు. వన భోజనాలను నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు పరండ్ల శారదా, పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుండేటి శ్రీధర్, గాజులరామారం పద్మశాలి సంఘం నాయకులు సాయినాథ్ నేత, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, సీనియర్ జర్నలిస్టులు ఈనాడు శ్రీనివాస్, టి. రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి, నాగభూషణం, పాండు, జి. రాజశేఖర్, టాక్స్ శ్రీనివాస్, గోసిక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడుదాం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడాలని కోరుతూ ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్డు వద్ద "చీఫ్ అండ్ బెస్ట్" పేరుతో కార్పొరేట్ హెయిర్ సెలున్ల ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణుల పుట్టగొట్టే ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారని దెబ్బతీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వృత్తి దారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఉత్తర్వులను (జిఓ) జారీ చేయాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కోరారు. కార్పొరేట్ చీఫ్ అండ్ బెస్ట్ సంస్థపై నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సిద్దిరాములు, చీఫ్ సెక్రటరీ వివిఎస్ఆర్. వెంకట్, చైర్మన్ గడ్డం రవీందర్, హరికృష్ణ, ప్రసాద్, రవి, రేణయ్య, కె. పరమేష్, నదీమ్ రాయి, బండారి తిరుపతి దాసు, శ్రీనివాస్, బాచుపల్లి శ్రీనివాస్, బిక్షపతి, నాగరాజు, సతీష్, కాశీరాం, బాలు, ఉమాశంకర్, తులసి రామ్, నాగరాజు, రవి, సూర్య చంద్రరావు, కుమార్, బాలాజీ, ఎస్ఆర్. వెంకటేష్, ఎ. సాయి కుమార్, పి. సాయి కుమార్, యాకోబ్, మహేష్, పి.సాయి, ద్వారక పరమేష్, సిహెచ్. నందు, అరవింద్, సతీష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు సహాయ పరికరాల పంపిణీ ఇంకెప్పుడు...?

**- లబ్ధిదారుల ఎంపిక జరిగి నెలలు గడుస్తున్నా పంపిణీకి నోచుకోని పరికరాలు**

**- డిసెంబర్ 3 లోపు సహాయ పరికరాలు పంపిణి చేయకుంటే ఉద్యమం చేస్తాం**



**హైదరాబాద్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :వికలాంగులకు సహాయ పరికరాలను తక్షణమే పంపిణీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య, గౌరవ అధ్యక్షులు టి. వరమ్మ, కోశాధికారి ఆర్. వెంకటేష్ లు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 3 లోపు సహాయ పరికరాలను పంపిణీ చేయకుంటే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు ఉచితంగా సహాయ పరికరాలను పంపిణీ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం గత జూన్ 6 న టీవీసీసీ/సి1/119/2024 పేరుతో నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో పరికరాల కోసం వేలాది మంది వికలాంగులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. సుమారు 7920 మంది లబ్ధిదారులకు 16 రకాల సహాయ పరికరాలు పంపిణీ చేయడానికి జిల్లా స్థాయిలో లబ్ధిదారుల ఎంపిక జరిగి నెలలు గడుస్తుందన్నారు. కానీ పరికరాలు పంపిణీకి నోచుకోవడం లేదన్నారు. పరికరాల పంపిణీ కోసం రూ. 50 కోట్లు కేటాయించినా ప్రభుత్వానికి పంపిణీ చేయడానికి సమయం దొరకడం లేదా అని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రోజువారీగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కానీ వికలాంగుల పరికరాల పంపిణీకి ఎందుకు ముందుకు రావడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం పరికరాల పంపిణీకి తేదీని నిర్ణయించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# యథేచ్ఛగా అక్రమ షెడ్ నిర్మాణాలు...

**- నాగారం మున్సిపల్ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమ షెడ్ నిర్మాణం..**

**- అక్రమ నిర్మాణాలపై స్పందించని కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారిణి...?**








**నాగారం, నవంబర్ 18, (తెలంగాణ దిశ)** :నాగారం మున్సిపాలిటీ పరిధి ఇండస్ట్రియల్ ఏరియాలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా గుట్టు చప్పుడు కాకుండా అక్రమ షెడ్ నిర్మాణం చేపడుతున్నారు. అక్రమార్కులు కనుసన్నల్లో దర్జాగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ఈ అక్రమ షెడ్ల నిర్మాణం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. లంచాలకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది చోట మోటా నాయకుల సహకారంతో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకరిని చూసి మరొకరు అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్న పట్టించుకునే నాధుడే కరువ్వడంతో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నాగారం మున్సిపల్ లో అక్రమాలకు అడ్డాగా మారింది అనడంలో సందేహం లేదు..? చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. గతంలో అక్రమ నిర్మాణాలపై పత్రికల్లో అనేక వార్తలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఈ అక్రమ నిర్మాణంపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేసారు.

# గాజులరామారంలో ఘనంగా స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు







**కుత్బుల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం గాజుల రామారం దేవేందర్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎండి. లాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రిగా, ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. దేశ సేవ కోసం ఆమె జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మహిళ నాయకురాలు రెహనా బేగం, మైనార్టీ ప్రెసిడెంట్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షఫీ, అజయ్, అష్ఫల్ షేక్, శ్రీలత, మరియాల మహేష్, కృష్ణారెడ్డి, అజీమ్, శైలేష్, రమేష్, ముక్తార్, వంశీ భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావునగర్ లో ఘనంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు





**ఏఎస్ రావునగర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఏఎస్ రావునగర్ లోని రాధిక చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాకాల రాజు, పెద్ది నాగరాజు, స్టేట్ ఓబిసి కన్వీనర్ మేదరి రామలింగం, అల్లూరయ్య, అనిల్ కుమార్, సుంకు శ్రీకాంత్ రెడ్డి, భద్ర గామ నరసింహ, తాళ్లపల్లి సందీప్ గౌడ్, శ్రీనివాస్, శివ, విష్ణు జివి. చౌదరి, చిందం బాల్ నరసింహ, బాజీ భాషా, తాడూరి ఉషారాణి, ప్రభాకర్, ప్రభాస్, సాహెబ్, జిఎస్ ఎన్ రావు, సలీం, రహమతుల్లా, అల్లా బక్షి, సుభాన్, పీరా మస్తాన్, సాహెబ్, ఎస్ఎం ఇబ్రహీం, సుభాని, ఎస్. రహమతుల్లా, ఖాన్, మత్తు ఎస్ కె, జానీ, రహమత్, కె. ప్రసాద్ విజయలక్ష్మి, మహాలక్ష్మి, పద్మ, ఎం. పద్మ, ఎస్ఎం. సుభాని, ఎస్ఏ రెహమాన్, విజయలక్ష్మి, పల్లవి, రాధా, ఉమా తదితరులు పాల్గొన్నారు.




# బాచుపల్లి ఫ్లై ఓవర్ వద్ద పనులను సమీక్షించిన ట్రాఫిక్ పోలీస్ అధికారులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ వద్ద చేపడుతున్న పనులను బుధవారం పోలీస్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సంయుక్త కమిషనర్ గజరావు భూపాల్ (ఐపిఎస్), అదనపు డిసిపి వీరన్న, మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య తదితర పోలీసు అధికారులు ఫ్లైఓవర్ పనుల పురోగతిని స్థానిక ట్రాఫిక్, పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజరావు భూపాల్ స్థానిక పోలీస్, ట్రాఫిక్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ఫ్లైఓవర్ పూర్తి అయ్యేంత వరకు ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నియంత్రించాలని ఆదేశించారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సంయుక్త కమిషనర్ ను బాచుపల్లి పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

# కుషాయిగూడ పిఎస్ పరిధిలో వ్యభిచార గృహంపై దాడి

**కుషాయిగూడ, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడ పిఎస్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో బుధవారం కుషాయిగూడ పోలీసులు వ్యభిచార గృహం పై దాడి చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కాలనీలోని రోడ్డు నెంబర్ 3లోని ఒక ఇంట్లో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి ఒక బాధితురాలితో సహా ఈస్ట్ గోదావరి జిల్లా తాపేశ్వరం కు చెందిన నిర్వాహకురాలు గుత్తుల సత్యవతి, అల్వాల్ కు చెందిన విటుడు లోయపల్లి సంతోష్ కుమార్ లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించగా చంద్రశేఖర్ అనే వ్యక్తి సహాయంతో సత్యవతి గత మూడు నెలలుగా హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలలో ఇల్లు అద్దెకు తీసుకుని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి మహిళలకు డబ్బు ఆశ చూపించి హైదరాబాద్ తీసుకొచ్చి బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. అనంతరం వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బాధితురాలిని రెస్క్యూ హోమ్ కు పంపించి చంద్రశేఖర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**దమ్మాయిగూడ, నవంబర్ 18, (తెలంగాణ దిశ)**:కాలనీలలో మౌలిక వసతులకల్పన కోసం కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పు రామారావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు సుందరయ్య కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ దశలవారీగా అన్ని కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీకి చెందిన పూస యాదగిరి కాలు విరిగి బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ ప్రెసిడెంట్ నేమూరి మహేష్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం రూ. ఐదు వేలు ఆర్థిక సహాయం అంద జేసారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజి కాలనీ ప్రెసిడెంట్ పర్షు రామ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సాగర్ గౌడ్, కొండయ్య, యూసఫ్, చిన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

(చర్లపల్లి, తెలంగాణ దిశ)



# సంపాదకీయం

## బస్సుల ప్రమాదానికి కారణం ఏమిటీ..?

ఆర్థిక స్థిరత్వం ఉన్నవారు కార్లు కొనుగోలు చేస్తారు. సుదూర ప్రాంతాలలో ప్రయాణం చేయడానికి కార్ల మీదనే వెళుతుంటారు. మధ్యతరగతి, పేద వర్గాలకు చెందినవారు మాత్రం ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్తారు. నేటి కాలంలో కూడా పేదలకు, మధ్యతరగతి వారికి ఆర్టీసీ బస్సులు అనేది అత్యంత నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి. పైగా ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల చాలామంది మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను సుశిక్షితులైన డ్రైవర్లు నడుపుతారు. అందువల్లే చాలామంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. పైగా ఇటీవల కాలంలో ప్రైవేటు బస్సులలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చాలామంది ఆర్టీసీ బస్సులనే నమ్ముతున్నారు. ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు సమర్థవంతంగానే తోలుతున్నప్పటికీ.. బిజీ రోడ్లమీద ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురవుతున్నాయి. సోమవారం మిర్జాగూడ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణం కంకరలోడుతో వస్తున్న టిప్పర్. ఈ రోడ్డు మీద ఉన్న గుంతను తప్పించబోయి కంకరలోడు టిప్పర్ డ్రైవర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. రెండు వాహనాలు కూడా విపరీతమైన వేగంతో ఉ ండడం.. టిప్పర్ బస్సును అత్యంత వేగంగా ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. టిప్పర్ ఢీ కొట్టిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సును తోలుతున్న డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడువారం రోజుల వ్యవధిలోనే రెం డు బస్సు ప్రమాదాలు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు.. ప్ర భుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలిచా యి. కర్నూలు అగ్నిప్రమాదంలో 19 మంది, చేవెళ్ల ఆర్టీసీ దుర్ఘటనలో 20కి పైగా మరణించడంగ్ర్భాంతి కలిగించే అంశం. ప్రజాకర్షక ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలు, వాటికి అనుగుణంగా మౌలిక వస తులు, రవాణా వ్యవస్థను సిద్ధం చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటనలు సంభవిం చాయి. ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తూ, మరోవైపు పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపకపోవడం ఆర్టీసీ సంస్థ తీవ్ర వైఫల్యంగా పేర్కొనవచ్చు. సోమవారం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డ ప్ర మాదంలో మరణాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం, ఆర్టీసీ బస్సులో ఓవర్‌లోడింగ్ ఉండటమే. ఉచిత ప్రయాణ పథకం ద్వారా బస్సులలో రద్దీ విపరీతంగా పెరిగినప్పటికీ, సంస్థ అదనపు సర్వీసులను నడ పడానికి బదులు, ఉన్న బస్సుల్లోనే సీటిం గ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటుంది. ప్రజా రవాణా వ్యవ స్థ నిబంధనల ప్రకారం ఇది స్పష్టమైన ఉల్లంఘన. ప్రయాణికులకు భద్రత కల్పించడంలో ఆర్టీసీ విఫలమైంది. ఈ ఓవర్‌లో డింగ్‌కు బాధ్యులైన అధికారులపై, సిబ్బందిపై తక్షణమే నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ బస్సు ప్రమాదానికి మరో కీలక కారణం.. జాతీయ రహదారి (ఎన్‌హెచ్) విస్తరణ పనులు ఏళ్ల తరబడి నిలిచిపోవడం. రద్దీగా ఉండే ఈ మార్గాన్ని ఇరుకుగా ఉంచడం, మౌలిక సదుపాయాల లోపాన్ని తెలియజేస్తోంది. స్థానిక రాజకీయ వివాదాలు, పర్యావరణ అనుమతుల సాకులతో రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం అనేది అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది. ఓవర్‌లోడింగ్‌తో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, ఇరుకు రోడ్డుపై అతివేగంతో వచ్చి న లారీని ఢీకొనడం.. ఈ ప్రమాదం పాల నా వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు కొత్తేమీ కాదు. ఇప్పటివరకు చేవెళ్ల రహదారిపై చోటుచేసుకున్న ప్రమాదాల్లో 200 మంది మృతి చెందగా.. 600 మంది గాయాలపాలయ్యారు. అసలు ఆ రోడ్డుపై ఎందుకిలా ప్రమాదాలు జరుగుతున్నాయనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది. నిజానికి ఎన్ హెచ్ 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణం ప్రతిపాదన ఉంది. అయితే, ఈ రహదారికి ఇరు వైపులా చెట్లు ఎక్కువగా ఉండటంతో గ్రీన్ ట్రైబ్యునల్ అనుమతుల జాప్యంతో నిర్మాణాలకు బ్రేక్ పడుతోంది. హైదరాబా ద్- ఎన్‌హెచ్ 163 (చేవెళ్ల రోడ్డు)లో గత ఐదేళ్లలో మేజర్ యాక్సిడెంట్స్ చాలానే అయ్యాయి. ఇరుకైన రోడ్లు, షార్ప్ బెండ్స్, ఓవర్‌లోడ్ టిప్పర్లు, రాంగ్-సైడ్ డ్రైవింగ్ కారణంగా ప్రతి నెలా ఒకటి రెండు ఘోరాలు జరుగుతూనే వస్తున్నాయి. సోమవారం ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం కారణమైతే, గతేడాది డిసెంబర్ 2వ తేదీన ఆలూరు గేట్ దగ్గర వేగంగా వస్తున్న లారీ కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, పది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇలా 2018 నుంచి జరి గిన వివిధ ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 200 మందికి పైగా చనిపోయారు. ఆరు వందల మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. కర్నూలు బస్సు అగ్నిప్రమాదం వెనుక ప్రైవేటు రవాణా సంస్థల అక్రమ ధోరణి స్పష్టంగా ఉంది. అనుమతులు లేకుండా బస్సు రూపకల్పనను మార్చడం, అత్యంత మండే స్వభావం గల వస్తువులను తరలించడం అనేది చట్టపరంగా నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, నేరపూరితమై న చర్య. ప్రయాణికులకు భద్రత కల్పించే కనీస నిబంధనలను, అగ్ని నిరోధక ప్రమాణాలను విస్మరించినందుకు ఆ సంస్థలపై ఉక్కుపాదం మోపాలి. ఈ అక్రమాలకు పాల్పడే సంస్థలపై లైసెన్స్‌ల రద్దుతో పా టు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. చేవెళ్ల ఘటనలో ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పథకం తీసుకొచ్చిన ప్రభుత్వానిపై నిందను వేయలేం. ఎందుకంటే ప్రయాణికుల భద్రతను చూసుకోవాల్సింది ఆర్టీసీ సంస్థ. కొత్త బస్సులు కొనుగోలు చేశామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ ఆర్టీసీ మాత్రం రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో అదనంగా బస్సు సర్వీసులు పెంచడంలో మీనమేషా లు లెక్కిస్తున్నది. అయితే చేవెళ్ల ప్రమాదంలో బస్సు డ్రైవర్ తప్పు లేదని ఆర్టీసీ యాజమా న్యం పేర్కొనడం గమనార్హం. టిప్పర్ అతివేగంగా దూసుకురావడంతో బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు వెల్లడించింది. ఆర్టీసీ సంస్థ తమకు అందుబాటులో ఉన్న తక్కువ బస్సులతోనే ఎక్కువ లాభాలు పొందాలనుకోవడం క్రూరమైన చర్య కిందకు వస్తుంది. ఈ రెండు దుర్ఘటనల విషయంలో ప్రభుత్వం తక్షణమే ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి. రద్దీని నియంత్రించడంలో విఫలమైన ఆర్టీసీ అధికారులపై, రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యానికి కారణమైన ఇం జినీరింగ్ అధికారులపై చట్టపరమైన చ ర్యలు తీసుకోవాలి. ప్రైవేటు సంస్థల అక్రమాలను అరికట్టడంలో విఫలమైన రవా ణా శాఖ అధికారులపై కూడా జవాబుదా రీతనం విధించాలి. కేవలం పరిహారాలు ప్రకటించడం కాకుండా, ప్రాణ నష్టానికి కారణమైన వారిపై కఠిన శిక్షలు విధించ డం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నివారించగలం. ప్రభుత్వాలు త క్షణమే స్పందించి, చేవెళ్ల వద్ద నిలిచిపోయి న జాతీయ రహదారి విస్తరణ పనుల ను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టా లి. ఆర్టీసీ సంస్థ తమ సిబ్బందికి భద్రతా నిబంధనలపై శిక్షణ ఇవ్వాలి. అలాగే పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసి, అదనపు సర్వీసులను నడపాలి. రోడ్డు భద్రతను అత్యంత ముఖ్యమైన పాలనా అంశంగా గుర్తించాలి.

# ఏకమైన 38 ముదిరాజ్ సంఘాల నేతలు

## బీసీ గ్రూప్ “డి” నుంచి బీసీ గ్రూప్ “ఏ” కి మార్చే అంశంపై విస్తృత చర్చ

### జీఓ నెంబర్.15 అమలుకు ఎదురవుతున్న సవాళ్లపై వ్యూహ రచన - బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో కీలక సమావేశం





**హైదరాబాద్, నవంబర్ 19, (తెలంగాణ దిశ) :** ముదిరాజ్ జాతి అభివృద్ధి, సామాజికంగా ముదిరాజులను బలపరచడం, రాజకీయ గుర్తింపును సాధించడం కోసం పార్టీలకు అతీతంగా ముదిరాజ్ అఖిలపక్ష సమావేశం బుధవారం హైదరాబాద్ బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 38 ముదిరాజ్ సంఘం నాయకులు ,వివిధ విభాగాలలో పనిచేస్తున్న కీలక నాయకులు, వివిధ పార్టీల నాయకులు,సామాజిక ప్రతినిధులు హాజరై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలను తీసుకున్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో ప్రధానంగా ముదిరాజ్‌లను బీసీ గ్రూప్ “డి” నుంచి బీసీ గ్రూప్ “ఏ” కి మార్చే అంశంపై విస్తృత చర్చ జరిగింది. అంతేకాకుండా జీవోఎంఎస్ నం.15 అమలుకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమిం చేందుకు సమగ్రమైన వ్యూహరచన అవసరమని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో పార్టీల వారీగా రిజర్వేషన్లు కేటాయించే విధానం ప్రారంభమైతే బీసీలకు మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని నాయకులు డిమాండ్ చేశారు. అందులో జనాభా ఆధారంగా ముదిరాజ్‌లకు 16 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, డిసెంబర్ 1న తెలంగాణలో తొలి అమరుడు అయిన పోలీస్ క్రిష్టయ్య వర్ధంతిని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సమావేశం కోరింది. అదేవిధంగా ట్యాంక్‌బండ్‌పై వీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

**మనతరం ముగిసింది.. వచ్చే తరానికైనా వారిధి కడదాం**

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ..మన తరం ముగిసింది. ఇప్పుడు ఆలస్యానికి చోటు లేదు.మన తరాలు ఎదుర్కొన్న బాధలు, అన్యాయం, అవకాశాల కొరత..ఇవన్నీ ఇక్కడితో పూర్తి కావాలి..వచ్చే తరానికి మనమే వారధి కడదాం. ఇప్పటిదాకా ఎవరైనా ఇస్తారేమో అని ఎదురు చూశాం ..ఆ చూసే రోజులు పోయాయి. ఎదురుకాలం మనమే రాద్దాం. దారిని మనమే వేద్దాం. ముదిరాజుల ఐక్యతే మన బలం. మన హక్కులు, మన గౌరవం, మన వర్గీకరణ.. ఇవి మనకు వరంగా లేవు, హక్కులుగా రావాలి. పార్టీలు మారినా మా లక్ష్యం మారకూడదు. నాయకులు మారినా మన పోరాటం ఆగదు. ఇక్కడి నుంచి ప్రతి అడుగు స్పష్టంగా ఉండాలి.. ఉంటుంది. ముదిరాజ్ లబీసీ ఏ వర్గీకరణ కోసం, మన యువతకు అవకాశాల కోసం, మన జాతి భవిష్యత్తు కోసం, ఎవరూ నిలువలేని బలంతో ముందుకు సాగుదాం .మన తరం ముగిసింది%ొ%ఇప్పుడు మార్పు మన చేతుల్లో ఉంది.వచ్చే తరానికి వెలుగు చూపే దారి మనమే కడదాం %ొ% మనమే నడిపిద్దాం.. అని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. యువ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి న్యాయం జరగాలంటే ముదిరాజులు బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్పు అత్యవసరమని జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 సంఘాలు ఒకే వేదికపైకి రావడం చారిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు.మన జాతి అభివృద్ధి కోసం ఇక మాటలు కాదు. స్పష్టమైన చర్యలు కావాలంటూ పిలుపు నిచ్చారు. బీసీ ఏ వర్గీకరణ మనహక్కు అని కాసాని వీరేష్ నినదించారు..అన్నీ సంఘాలు కలిసి రావడం ముదిరాజ్ సమాజ బలాన్ని పెంచుతుందని అన్నారు... ప్రభుత్వం మన న్యాయమైన డిమాండ్‌ను సానుకూలంగా పరిగణించాలని కోరుతున్నామని కాసాని వీరేష్ అన్నారు. ముదిరాజ్‌ల ఐక్యతే మన శక్తి. వర్గీకరణ మార్పు సాధించేవరకు మన పోరాటం ఆపకూడదని కోరారు. మన న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం ముందు ఉంచుతామని ప్రభుత్వం స్పందించకపోతే ప్రతీ ముదిరాజ్ బిడ్డ మన జాతి గౌరవం కోసం మన హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.




## మల్లాపూర్ ప్రధాన రహదారిపై

# హైమాస్ లైట్స్‌కు మరమ్మత్తులు





**మల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ ప్రధాన రహదారిపై గత కొన్ని రోజులుగా వెలగని హైమాస్ లైట్లకు బుధవారం కాప్రా మున్సిపల్ విద్యుత్ విభాగం అధికారులు మరమ్మతులు చేశారు. ఈ పనులను కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో డివిజన్ లో అన్ని సమస్యలు పరిష్కరిం చుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా డివిజన్ అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ విద్యుత్తు డిఈ రవీంద్ర, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సాయి, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం మాజీ ఉప సర్పంచ్ హబీబ్ మృతి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ హబీబ్ (75) బుధవారం తన స్వగృహం లో మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా షుగర్, రక్త పోటు వ్యాధితో బాధపడుతున్నాడు. 1981-1985 వరకు ఆయన నాటి సూరారం గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆనాటి సర్పంచి ముత్తయ్య ముదిరాజ్ తో కలిసి సూరారం గ్రామానికి విశిష్ట సేవలను అందించారు. ఆదాయం కోసం ఆయన ఏనాడు వెంపర్లాడకుండా షాపూర్ నగర్ లోని ఆర్ జి ఫౌండ్రీ పరిశ్రమ లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సూరారం గ్రామ పంచాయతీకి ఉప సర్పంచిగా బాధ్యతలు నిర్వహించారు. హబీబ్ మృతికి సూరారం గ్రామస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్గీయ హబీపు మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు.

## శ్రీ చైతన్య సీబీఎస్ఇ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



పాఠశాల విద్యార్థులకు దంత సమస్యలపై దంత వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. హనుమకొండలోని శ్రీ చైతన్య సీబీఎస్ఇ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు దంత సమస్యలపై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దంత వైద్యులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులను పంపిణీ చేసారు. దంత సమస్యలు రాకుండా ఉండడానికి పలుసూచనలు సలహాలు చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, డీన్ కరుణాకర్, ప్రైమరీ ఇంచార్జ్ షాహిన్, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రావణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

- (హనుమకొండ, తెలంగాణ దిశ)

# దేవుడి సేవ చేశాను.. ఎన్ని కావాలంటే అన్ని కేసులు పెట్టుకోండి..

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట జరిగి 9మంది భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, ఓనర్ హరి ముకుంద పండా స్పందించారు. దమ్ముంటే.. తనపై ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి అని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతా శ్రీనివాసుడు చూసుకుంటాడు అని అన్నారు. భక్తులు కోసం, మంచి జరుగుతుందని ఆలయం కట్టానని ఆయన చెప్పారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన పని లేదన్నారు.నా సొంత స్థలంలో, నా సొంత డబ్బుతో దేవాలయం నిర్మించుకున్నానని ఆయన వివరించారు. పేదలకు సాయం చేయడానికి కార్యక్రమాలు చేస్తున్నా అని వెల్లడించారు. తొక్కిసలాట మరణాలతో నాకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అంతమంది భక్తులు వస్తారని నాకు కూడా తెలియదన్నారు హరి ముకుంద పండా. దేవుడి గుడికి పర్మిషన్ లేంటి? అని ఆయన ప్రశ్నించారు.నాకు 94ఏళ్లు. ఒక్కసారిగా జనం వచ్చేశారు.

వారిని కంట్రోల్ చేయలేకపోయాను. నేను పక్కకి వెళ్లిపోయాను. నా మీద కేసు పెట్టుకోండి. టెంపుల్ కట్టానని కేసు పెట్టుకోండి. నా జాగాలో నా డబ్బుతో టెంపుల్ కట్టాను. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఈ గుడిలో నాకు పైసా రాదు. రోజూ నేనే నా చేతి నుంచి డబ్బులు పెడతాను. బియ్యం బస్తాలు తెప్పించాను. ప్రసాదం చేయించి భక్తులకుపంచి పెడతాను. 9 మంది చనిపోయారో, 10 మంది చనిపో యారో, 50 మంది చనిపోయారో నాకు తెలీదు.నాకు తెలిసిందల్లా ఒక్కటే.. దేవుడి సేవ. ఉదయం లేచినప్పటి నుంచి శ్రీనివాసుడి సేవ చేసుకుంటాను. గుడికి వచ్చినోళ్లకు జాగ్రత్తగా వెళ్లండి అని చెబుతాను.

దేవుడి ప్రసాదం ఇస్తారు తిని వెళ్లండి అని చెప్తాను. ప్రభుత్వానికి దమ్ముంటే నాపై 10 కేసులు పెట్టుకోమనండి. నేను ఏం తప్పు చేశాను? ఎవరినైనా కొట్టానా? తిట్టానా?

నా ఇంట్లో డబ్బు తీసుకెళ్లి అన్నం వండి పేదలకు, భక్తులకు పెడుతున్నా. నాపై కేసు ఎందుకు పెడుతుంది?. దమ్ముంటే కేసు పెట్టండి. ఏం కేసు పెడతారో పెట్టుకోండి” అని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఓనర్ హరి ముకుంద పండా అన్నారు.



## పొట్లకాయలు అంటే ఇష్టం లేదని దూరం పెడుతున్నారా..

# ఈ లాభాలను కోల్పోతారు..

పొట్ల కాయలు అంటే చాలా మందికి అంతగా నచ్చవు. వీటిని తినేందుకు అధిక శాతం మంది విముఖతను వ్యక్తం చేస్తుంటారు. ఇవి ఉండే కలర్, వీటి షేప్, టేస్ట్ వల్ల ఈ కాయలను తినేందుకు చాలా మంది అంతగా ఆసక్తిని చూపించరు. కానీ పొట్లకాయలను తినకపోతే అనేక లాభాలను కోల్పోయినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పొట్లకాయలను కేవలం ఇండియాలోనే కాక పలు ఆసియా దేశాల వాసులు కూడా తింటారు. పొట్లకాయలతో చాలా మంది కూర చేస్తుంటారు. పెరుగు లేదా పాలతో కలిపి పొట్లకాయలను వండి తింటారు. ఈ కూర ఎంతో రుచిగా ఉంటుంది. పొట్లకాయలను జ్యూస్‌లా చేసి రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గేందుకు..: పొట్లకాయల్లో క్యాలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. ఈ కాయలతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. పొట్లకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. పొట్లకాయల్లో ఉండే ఫైబర్ కారణంగా ఈ జ్యూస్‌ను తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. పొట్లకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి.

రోగ నిరోధక శక్తికి..: పొట్లకాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ కాయల్లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. చర్మాన్ని సంరక్షించే కొల్లాజెన్‌ను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. పొట్లకాయల్లో అనేక బి విటమిన్లు ఉంటాయి. థయామిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్ వంటివి ఈ కాయల్లో అధికంగా ఉంటాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడేలా చూస్తాయి. పొట్లకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో హైపో గ్లైసీమిక్ గుణాలు ఉంటాయి. ఇవి షుగర్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి. కనుక డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి.

లివర్ ఆరోగ్యానికి..: పొట్లకాయల్లో అనేక విటమిన్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పొట్లకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో ఉండే డైయురెటిక్ గుణాలు శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో శరీరం డిటాక్స్ అవుతుంది. పొట్లకాయల్లో హెపాటో ప్రొటెక్టివ్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల ఈ కాయల జ్యూస్‌ను రోజూ తాగుతుంటే లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ఇలా పొట్లకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటున్నా లేదా వాటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా అనేక లాభాలను పొందవచ్చు.

# బ్లూ ఇయర్ అంటే ఏమిటి?



మా బాబుకు మూడేండ్లు. హుషారుగా ఉండేవాడు. చక్కగా మాట్లాడేవాడు. కానీ,ఈ మధ్య పిలిస్తే పలకడం లేదు. కొంచెం గట్టిగా పిలవాల్సి వస్తున్నది. డాక్టర్‌కు చూపిస్తే లోపల నీరు చేరింది. 'బ్లూ ఇయర్' ప్రాబ్లమ్ అన్నారు.దీనికి ఆపరేషన్ అవసరమా మందులతో తగ్గుతుందా?మామూలుగా మధ్య చెవిలో (కర్ణభేరి పొర లేదా టింపానిక్ మెంబ్రేన్ వెనుక) నీరు చేరుతుంది. ధ్వని తరంగాలు సరిగా ప్రసరించకపోవడం వల్ల సరిగా వినిపించదు. బ్లూ ఇయర్‌కి తప్పనిసరిగా వైద్యం అవసరమని చెప్పలేం. కొంతకాలం ఎదురుచూసి వైద్యం చేయించుకోవచ్చు. ఈఎన్‌టీ వైద్యులు పరీక్షలు చేసి.. వినికిడి లోపం ఎంత ఉంది? ఇబ్బంది ఎంత తీవ్రంగా ఉందో గుర్తించి అవసరాన్ని బట్టి చిన్న ట్యూబ్‌ల వంటి గ్రామెట్స్‌ని కర్ణభేరి పొరలో పెడతారు. దీంతో వినికిడి సమస్య మెల్లమెల్లగా తగ్గిపోతుంది. ఆ ట్యూబ్‌లు ఆరు నెలల నుంచి సంవత్సరం లోపు బయట పడిపోతాయి. వినికిడి మెరుగవుతుంది. బ్లూ ఇయర్ సాధారణమైన సమస్యే. పూర్తిగా నయం అవుతుంది. కొన్నిసార్లు మాత్రమే గ్రామెట్స్ అమర్చాల్సి వస్తుంది. ఈఎన్‌టీ డాక్టర్ సలహా ప్రకారం వైద్యం చేయించండి. ఇది పెద్ద ఆపరేషన్ కాదు. కంగారు పడే సమస్య కాదు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం..



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి.

రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

అవసరానికి మించి తినొద్దు: శరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకోవటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజా పండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.

కేలరీలను అవసరాన్ని బట్టే తీసుకోవాలి: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.


పిండిపదార్థాలు మేలు: ప్రతి ఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో, రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

డ్రైఫ్రూట్స్ మంచిదే!: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

సీజనల్ ఫ్రూట్స్‌తో బలం: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతో మేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఉదయమో, సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. అవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మార్కెట్లో అనేక రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. వీటితోపాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు ఉండే పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బత్తాయి,నారింజ వంటి పండ్లతో మంచి ఆరోగ్యం మెరుగుదల అవుతుంది. ఇవి తీసుకుంటే జలుబు చేస్తుందనేది అపోహ మాత్రమే. అది నిజం కాదని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. మొలకెత్తే గింజల్లోనూ పోషకాలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.

# ఆ రెండింటి మిశ్రమంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టొచ్చు..!



ఈ ఉరుకులు, పరుగుల జీవితాల్లో వండుకుని తినడానికి కూడా సమయం ఉండటంలేదు. సంపాదన రేసులో పడి ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారు. దాంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడేజనాల్లోఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలామంది ఆయుర్వేద విధానాలను, వంటింటి చిట్కాల ను పాటిస్తున్నారు. వంటింట్లో లభించే పసుపు, తేనెతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడంవల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పసుపు, తేనె మిశ్రమం జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ మిశ్రమం సహజసిద్ధమైన లాక్సేటివ్ ఏజెంట్‌గా పనిచేస్తుందట. ఇది సుఖ విరోచనానికి దోహదపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలైన కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపు, తేనెలో విటమిన్ ఏ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలను రక్షిస్తాయి. పసుపు, తేనె కలిపి తీసుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్‌లు సైతం తగ్గుతాయి. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కల్పించడంలో పసుపు, తేనె మిశ్రమం తోడ్పడుతుంది. ఒక గ్లాస్ నీళ్లలో తగినంత పసుపు, తేనె కలిపి రోజూ ఉదయాన్నే తాగాలి. ఈ మిశ్రమం చర్మాన్ని లోపల నుంచి శుభ్రపరిచి ప్రకాశవంతంగా చేస్తుంది. లోపల నుంచి జరిగే డీటాక్సిఫికేషన్ వల్ల ముడతలు, మొటిమలు లాంటి సమస్యలు తగ్గిపోతాయి. ఈ మిశ్రమంలో జీవక్రియ వేగాన్ని పెంచే గుణం ఉంది. ఆకలిని నియంత్రణలో ఉంచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పసుపు, తేనె వేర్వేరుగా ఒకదానికొకటి అద్భుతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అలాంటి వాటిని కలిపి తీసుకున్నప్పుడు అది శరీరానికి రెండు రెట్లు లాభం చేస్తుంది. ప్రతి రోజు ఉదయం దీన్ని తీసుకునే అలవాటు చేసుకుంటే కేవలం 15 రోజుల్లోనే మీ శరీరంలో తేడాలను గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ఆ రెండింటి మిశ్రమంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టొచ్చు..!

ఈ ఉరుకులు, పరుగుల జీవితాల్లో వండుకుని తినడానికి కూడా సమయం ఉండటం లేదు. సంపాదన రేసులో పడి ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారు. దాంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడే జనాల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలామంది ఆయుర్వేద విధానాలను, వంటింటి చిట్కాలను పాటిస్తున్నారు. వంటింట్లో లభించే పసుపు , తేనె తో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడంవల్ల ఎన్నో రకాలఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. పసుపు, తేనె మిశ్రమం జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ మిశ్రమం సహజసిద్ధమైన లాక్సేటివ్ ఏజెంట్‌గా పనిచేస్తుందట. ఇది సుఖ విరోచనానికి దోహదపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలైన కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపు, తేనెలో విటమిన్ ఏ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలను రక్షిస్తాయి. పసుపు, తేనె కలిపి తీసుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్‌లు సైతం తగ్గుతాయి. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కల్పించడంలో పసుపు, తేనె మిశ్రమం తోడ్పడుతుంది. ఒక గ్లాస్



నీళ్లలో తగినంత పసుపు, తేనె కలిపి రోజూ ఉదయాన్నే తాగాలి. ఈ మిశ్రమం చర్మాన్ని లోపల నుంచి శుభ్రపరిచి ప్రకాశవంతంగా చేస్తుంది. లోపల నుంచి జరిగే డీటాక్సిఫికేషన్ వల్ల ముడతలు, మొటిమలు లాంటి సమస్యలు తగ్గిపోతాయి. ఈ మిశ్రమంలో జీవక్రియ వేగాన్ని పెంచే గుణం ఉంది. ఆకలిని నియంత్రణలో ఉంచి, బరువు తగ్గడంలో సహాయపడు తుంది. పసుపు, తేనె వేర్వేరుగా ఒకదానికొకటి అద్భుతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అలాంటి వాటిని కలిపి తీసుకున్నప్పుడు అది శరీరానికి రెండు రెట్లు లాభం చేస్తుంది. ప్రతి రోజు ఉదయం దీన్ని తీసుకునే అలవాటు చేసుకుంటే కేవలం 15 రోజుల్లోనే మీ శరీరంలో తేడాలను గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# పొట్టకు భారం



అనారోగ్యకరమని తెలిసినా జంక్‌ఫుడ్ అంటే చాలామందికి నోరూరుతూనే ఉంటుంది. నాలుక కట్టేసుకోవడం కష్టమైపోతుంది. అయితే జంక్‌ఫుడ్ పరిమితికి మించి తీసుకుంటే అరగడానికి చాలా సమయం పడుతుంది. పొట్టలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, ఆరోగ్యకరమైన చిరుతిండ్లే ఎంచుకోవాలి. ఒకవేళ జంక్‌ఫుడ్ తినకుండా ఉండటం కష్టంగా ఉంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. బర్గర్లు, పిజ్జాలు, చిప్స్, కుకీలు, ఐస్‌క్రీమ్‌లు, ఫ్రైడ్ చికెన్, హాట్ డాగ్స్, సాసేజ్ లాంటి ప్రాసెస్డ్ మాంసాహారాలు, సమోసాలు లాంటి నూనెలో బాగా వేయించినవి జంక్‌ఫుడ్ కిందికి వస్తాయి. వీటిలో ప్రొటీన్లు, కొవ్వులు, స్టార్చ్, చక్కెరలు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి అరగడానికి 3 నుంచి 6 గంటలు పడుతుంది. జంక్‌ఫుడ్స్ జీర్ణం కావడానికి మరిన్ని జీర్ణక్రియ ఎంజైములు అవసరమవుతాయి. పైగా ఈ జంక్‌ఫుడ్స్‌లో కృత్రిమ రంగులు లాంటివి కలుపుతారు. ప్రిజర్వేటివ్స్, రుచి పెంపుచేసే పదార్థాలను జోడిస్తారు. ఇవి జీర్ణక్రియను మందకొడిగా చేస్తాయి. జీర్ణ వ్యవస్థ మీద అదనపు భారాన్ని మోపుతాయి. మితిమీరి తిన్నారంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కడుపులో అసౌకర్యం, ఉబ్బరం, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ఇరిటబుల్ బోవెల్ డిసీజ్, యాసిడ్ రిఫ్లెక్స్ లాంటి పొట్ట సమస్యలు ఉన్నవాళ్లకు జంక్‌ఫుడ్ అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. కడుపులో ఇబ్బందిగా కూడా ఉంటుంది.

## తురకపాలెంలో యురేనియం

# అవశేషాలు గుర్తింపు..!



**గుంటూరు,తెలంగాణ దిశ :**గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో వరుస మరణాలతో జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం దీనిపై ఫోకస్ చేసింది. చెన్నైలో చేసిన టెస్టుల్లో యురేనియం ఉన్నట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో రెండు నెలల్లో ముప్ఫయి మందికి పైగా మరణించడానికి గల కారణాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. అయితే తురకపాలెంలో మరణాలకు ఒక ఆర్ఎంపీ ఇచ్చిన మందులు, ఇన్ ఫెక్షన్లు కారణమయి ఉండవచ్చని ఆ దిశగా విచారణ సాగింది. ఆ ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారించారు. ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్ ను కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. అయితే తాజాగా తురకపాలెంలో మరణాలకు, అనారోగ్య సమస్యలకు యూరేనియం అవశేషాలు కలిసిన నీరు తాగడం వల్లనేనంటూ మరో అధ్యయనంలో వెల్లడి కావడం విశేషం. గ్రామంలో అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. వాటిని ల్యాబ్ కు పంపించారు. అంతేకాదు నీరు, మట్టి నమూనాలను కూడా సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ కు పంపారు. అయితే నీటి నమూనాలు మాత్రం చెన్నై ల్యాబ్ కు పంపారు. ఈ ల్యాబ్ నుంచి రిజల్ట్ వచ్చినట్లు సమాచారం. అందులో తురకపాలెంలో ఉన్న నీటిలో యురేనియం అవశేషాలు వెల్లడయినట్లు తెలిసింది.తురకపాలెం గ్రామం చుట్టూ అనేక క్వారీలు ఉన్నందునఅక్కడ క్వారీ గుంతల్లో నీటిని ప్రజలు వినియోగిస్తున్నందున ఈ మరణాలు, తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలిసింది. స్ట్రాన్షియం అనే పదార్థంతో పాటు ఈకొలి బాక్టిరియా కూడా నీటిలో ఉన్నట్లు కనుగొన్నారని చెబుతున్నారు. అలాగే గ్రామంలో వివిధ ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపారు. కానీ ఒక్క చోట తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా బాక్టీరియా ఆనవాళ్లు లేవని గుర్తించారు. అయితే చెన్నై నివేదికలో మాత్రం అందుకు విరుద్ధంగా ఫలితాలు రావడంతో అక్కడి తాగు నీటి వల్లనే ఈ మరణాలు, తీవ్రమైన అనారోగ్యానికి కారణాలుగా వైద్యులు భావిస్తున్నారు. యురేనియం శరీరంలోకి వెళితే చాలా వెళితే చాలా ప్రమాదమని, దీనిద్వారా తొలుత కిడ్నీలకు, తర్వాత చర్మ సంబంధితమైన వ్యాధులు తలెత్తడమే కాకుండా మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు, ఎముకలను దెబ్బతినడం ఖాయమని, అవే మరణాలకు కారణం కావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పరిశోధన కోసం గ్రామంలోని త్రాగు నీరు, మట్టి, స్థానికుల రక్త నమూనాలను సేకరించి చెన్నై, ఎయిమ్స్, గుంటూరు జీజీహెచ్ ల్యాబ్‌లకు పంపించారు. రెండు నెలల వ్యవధిలో 30 మందికి పైగా చనిపోవడంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. జ్వరాలు వస్తున్నాయని ఆస్పత్రికి తీసుకెళ్తే మళ్లీ ఇంటికి తిరిగొచ్చే వారు తక్కువ అని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్న జ్వరాలకే ప్రాణాలు పోతున్నాయని, దీని వెనుక ఏదో పెద్ద కారణం ఉందని తురకపాలెం వాసులు అధికారులకు తెలిపారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు.జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలోని వైద్య నిపుణులు గుంటూరు శివారులోని తురకపాలెంను మంగళవారం (సెప్టెంబర్ 9న) సందర్శించారు. అసాధారణ మరణాలకు కారణాలపై ఎన్‌సీడీసీ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ హేమలత, నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం గ్రామంలో సమీక్షించింది. గ్రామస్తులను అడిగి పరిస్థితి తెలుసుకుని, కొన్ని వివరాలు సేకరించారు. చెన్నైలో పరీక్షించిన నీటి నమూనాల ఫలితాలు శనివారం వెలుగులోకి వచ్చాయి. అందులో తురకపాలెం పరిసరాల నీటిలో యురేనియం అవశేషాలు ఉన్నట్టు తేలింది. ఈ ప్రాంతంలో రాళ్ల క్వారీలు విస్తారంగా ఉండటం, వాటిలోనే స్థానికులు పని చేయడం, అలాగే ఆ క్వారీ గుంతలలోని నీటిని వినియోగించడమే ఈ సమస్యకు కారణమయ్యుండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అలాగే, నీటిలో స్ట్రాన్షియం అనే హానికర మూలకం మరియు ఈకొలి బ్యాక్టీరియా కూడా ఉన్నట్లు చెన్నై నివేదికలో తేలింది. అయితే, మొదటిసారిగా నిర్వహించిన పరీక్షల్లో మాత్రం బ్యాక్టీరియా కేవలం ఒకేచోటే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయంపై చెన్నై నివేదిక ఫలితాలు కొంత భిన్నంగా వచ్చాయని అధికారులు తెలిపారు.యురేనియం మానవ శరీరానికి ఎంతో ప్రమాదకరం అని డాక్టర్లు చెబుతున్నారు. ఇది తాగునీరు లేదా ఆహార మార్గంలో శరీరంలోకి ప్రవేశిస్తే మొదటగా మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలుగుతుంది. అనంతరం చర్మ సమస్యలు, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులు, ఎముకలకు దెబ్బతీసి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరించారు. పూర్తి సమాచారం మాత్రం ఇంకా అందాల్సి ఉండటంతో గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దీనిపైఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అప్పటి వరకూ వారికి రోజూ భోజనం, మంచినీరు అందించాలని నిర్ణయించారు.

# వార్నింగ్ లతో సరా..?



**గుంటూరు,తెలంగాణ దిశ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ దూకుడు పెంచారు. జనంలోకి వెళ్లడమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాలు అమలు కాకుండా వార్నింగ్ ల మీద వార్నింగ్ లు ఇస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్ర యివేటు పరం చేయడాన్ని జగన్ తప్పుపడుతున్నారు. తమ హయాంలో జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన భవనాలను నిర్మించామని, మౌలిక వసతులు కూడా అనేక కళాశాలల్లో కల్పించామని, కొన్ని చోట్ల మెడికల్ కళాశాలలో తరగతులు కూడా ప్రారంభమయ్యాయని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయడానికి చంద్రబాబు నాయుడు పెద్ద స్కామ్ కు తెరలేపారని ఆరోపించారు. తన సొంత మనుషులకు మెడికల్ కళాశాలలను కట్టబెట్టడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని దీని వెనక పెద్ద మొత్తంలో ముడుపులు చేతులు మారే అవకాశముందని ఆరోపించారు. అదే సమయంలో చంద్రబాబు నాయుడు కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం అంటే కేవలం భూములను కేటాయించడమే కాదని, అందుకు అవసరమైన అన్ని రకాలుగా వసతులతో పాటు ప్యాకల్టీని, అవసరమైన సామగ్రిని సిద్ధం చేయాల్సిన గత ప్రభుత్వం మొండి గోడలను వదిలేసిందన్నారు. ఇంత భారీ సంఖ్యలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసి, వాటిని నిర్వహించడం ప్రభుత్వానికి భారంగా మారుతుందని కూటమి నేతలు చెబతున్నారు. అందుకే పీపీపీ మోడల్ లో ప్రయివేటు వారికి అప్పగిస్తే తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రతి మెడికల్ కళాశాలలో యాభై శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద ఉంటాయని, పేద విద్యార్థులకు ఇది ఉపయోగమేనని వారు వాదిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించేకంటే ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో నాణ్యమైన వైద్య విద్య అందుతుందని అంటున్నారు.అధికారంలోకి వస్తే అయితే జగన్‌మాత్రం తాము తిరిగి అధికారంలోకి వస్తే తిరిగి ప్రభుత్వ పరం చేసుకుంటామని హెచ్చరించారు. ఎవరూ టెండర్లలో పాల్గొనవద్దని కూడా ఆయన పరోక్షంగా చెప్పారు. ఒకవేళ మెడికల్ కళాశాలను ఇప్పుడు తీసుకున్నా మూడేళ్ల తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి నుంచి ఖచ్చితంగా తీసుకుంటామని చెబుతున్నారు. అంటే ఒకరకంగా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూనే అందుకు ముందుకు వచ్చే వ్యక్తులపై కూడా బెదిరింపులకు దిగుతున్నట్లు కనిపిస్తుందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. భయపడే వారు లేరని అంటున్నారు. ఇదే సమయంలో ఖచ్చితంగా పబ్లిక్, ప్రయివేట్ పార్ట్ నర్ షిప్ పద్ధతిలో వైద్య కళాశాలలను నిర్వహిస్తామని కూటమి సర్కార్ చెబుతుంది. మొత్తం మీద ఏపీలో మెడికల్ వార్ మొదలయిందనే అనుకోవాలి. జగన్ కూడా స్వయంగా ఆందోళనల్లోకి దిగుతామని హెచ్చరించి ఈ అంశానికి మరింతగా పొలిటికల్ హీట్ పెంచినట్లయింది.

# అందుబాటులోకి నానో యూరియా!





**ఏలూరు,తెలంగాణ దిశ :**ఏపీలో యూరియా కొరత పొలిటికల్ హీట్ ఎక్కించింది. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చేసాం అంటూ ప్రకటన చేసింది. కానీ ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూరియాను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. మరోవైపు నానోయూరియా సైతం అందుబాటులోకి వచ్చింది. బస్తాలను మోసుకెళ్లే పనిలేకుండా అరలీటర్ నానో యూరియా వాడితే సరిపోతుంది. అంటే ద్రవ రూపంలో ఈ నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. దీని వినియోగం కూడా చాలా సులువు అని చెబుతున్నారు అధికారు లు. యూరియా కొరత ఉన్న నేపథ్యంలో ఈ నానో యూరియా వాడాలని అధికారులు సూచిస్తున్నారు. వరి, పత్తి వంటి పంటలపై ఈ నానో యూరియా పిచ్చికారి చేయవచ్చు. గత కొద్దిరోజులుగా అధికారులు అవగాహన పెంచడంతో ఈ నానో యూరియా వాడకం పెరిగిందిఅయితే ఇప్పటివరకు ఏపీలో పాత పద్ధతిలోనే ఎరువుల ను వాడుతున్నారు. నానో యూరియాత అధిక ప్రయోజనాలు ఉన్న దాని జోలికి పోవడం లేదు. వ్యవసాయ శాఖ నిపుణులు, శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడాలని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు.. అర లీటరు నానో యూరియాలో ఉంటాయని చెబుతున్నారు. సాధారణ యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిణామం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30% వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా నీటిలోనూ, భూమిలోను కలిసిపోతుందని నిపుణులు చెబుతున్నారు.శత శాతం పంటలకు ఉపయోగపడుతుంది. ఈ నానో యూరియా కణాల పరిణామం 32 నానో మైక్రాన్లు ఉంటుంది. ఏకంగా 80% పైగా మొక్కకు చేరుతుంది. అస్సలు వృధా ఉండదు. కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందెందుకు ఆలస్యం అవుతుంది. నానో యూరియా అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్ర హరితానికి చేరి వెంటనే ప్రభావం చూపుతుంది.

# ఆరోగ్య కేరళ దేశానికే ఆదర్శం..

దేశం అభివృద్ధి మార్గంలో నడుస్తోంది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఆ దేశంలో ప్రతి బిడ్డా జీవించే హక్కుని కాపాడడం. దేశంలో పుట్టిన ప్రతి చిన్నారి ఎదుగుదల పట్ల ప్రభుత్వాలు చూపే శ్రద్ధకి అది కొలమానం. తల్లీబిడ్డా సంరక్షణ కోసం పాలకులు తలపెట్టిన చర్యలు అందులో కీలకం. అయితే ఇది సాధించేందుకు 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశం నేటికీ ఆపసోపాలు పడుతోంది. కానీ ప్రజల అక్షరాస్యత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే కేరళ రాష్ట్రం ఆ మైలురాయిని సునాయాసంగా అధిగమించింది. అక్కడ ఏలుబడిలో ఉన్న వామపక్ష ప్రభుత్వం దశాబ్దాల తరబడి అవలంబించిన ప్రజారోగ్య విధానాలు ఆ లక్ష్యం సాధించేలా చేశాయి. ఈ విజయం ఏ స్థాయిదంటే, అమెరికా వంటి దేశాల శిశుమరణాల రేటుని అధిగమించేంతగా.. ఒక రాష్ట్రం తన దేశ సగటుని మించిపోయేంతలా చేసిన ఆ కృషి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

కేరళ రాష్ట్రం శిశు మరణాల రేటు (ఐఎంఆర్)ని ప్రతి వెయ్యి ప్రసవాలకి, 5కి తగ్గించింది. ఇది అమెరికా(5.6) కంటే తక్కువ. మన దేశ సగటు (25) కంటే ఐదు రెట్లు తక్కువని 2023 సాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(ఎస్ఆర్ఎస్) గణాంకాల నివేదిక తెలిపింది. ఈ రాష్ట్రంలో నవజాత శిశు మరణాల రేటు కూడా 4 కంటే తగ్గింది. దేశ సగటు(18) కంటే ఇది చాలా మెరుగ్గా వుందని నివేదిక పేర్కొంది. అభివృద్ధి చెందిన దేశాల స్థాయిలో కేరళ ఈ విజయం సాధించినట్లు భారత రిజిస్ట్రార్ జనరల్ విడుదల చేసిన నివేదిక కొనియాడింది. సర్వే ప్రకారం భారత శిశు మరణాల రేటు 2013లో 40 ఉంది.2023లో 25కి తగ్గింది. తల్లీపిల్లల ఆరోగ్యం విషయం అంచ నా వేసేందుకు ఈ సూచిక ఎంతో కీలకమైంది. కేరళలో 2021లో ఈ రేటు 6 ఉంటే, 2023 వచ్చేసరికి 5కి తగ్గింది. 'ఇది రాష్ట్ర ఆరోగ్యవి భాగం చేసిన విశిష్ఠ కృషి వల్లే సాధ్యమైందని కేరళ ఆరోగ్యశాఖా మంత్రి వీణా జార్జ్ అంటున్నారు. ఇంకా ఆమె ఏం చెప్పారంటే.. '2010లో ఐఎంఆర్ సూచిక వద్ద కేరళ 12 దగ్గర నిలబడింది. అప్పటి నుండీ కేరళ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో శిశు మరణాల గణాంకాలు, క్లినికల్ ప్రోటోకాల్స్, గర్భిణీ-నవజాత శిశు సంరక్షణ సేవలని విస్తరించింది. దీంతో క్రమంగా మరణాల రేటు తగ్గుతూ వచ్చింది. ఆస్పత్రులని జాతీయ ప్రమాణాలకు తగినట్లు అప్‌గ్రేడ్ చేశాం. ప్రసవం జరిగే ఆస్పత్రులన్నింటిలోనూ ప్రమాణాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రంలో 16 ఆస్పత్రులు నేషనల్ టార్గెట్ క్వాలిటీ సర్టిఫికెట్లు పొందాయి. ఆరు హాస్పటళ్లు నేషనల్ ముస్కాన్ గుర్తింపుని దక్కించుకున్నాయి. మాతాశిశువుల ఆరోగ్య సంరక్షణ కోసం అనుకూల ఆస్పత్రి పథకాన్ని దేశంలో తొలిసారి కేరళ రాష్ట్రమే అమలుచేసింద'ని వీణా చెప్పారు.



కిశోర నోడల్ అధికారి డాక్టర్ అమర్ ఫెట్టల్ ఈ విషయంపై మాట్లాడుతూ 'ఈ పురోగతి సాధించడానికి కిందిస్థాయి ఉద్యోగి నుండి ఎంతో శ్రమించారు. ఈ విజయంలో మహిళల అక్షరాస్యత ముఖ్యపాత్ర పోషిస్తుంది. సరైన టీకాలు, తల్లిపాలు, గర్భ సంరక్షణ, గర్భిణీ సంరక్షణ ఇవన్నీ సజావుగా నిర్వహించాలంటే ప్రతి అమ్మ విద్యావంతురాలై ఉండాలి. ఆ దిశగా ప్రతి అమ్మకి అవగాహన కల్పించేలా ఫీల్డ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, కిందిస్థాయి కార్మికులు మహిళల్లో అక్షరాస్యత పెంచేలా కృషిచేశారు. ఆ తరువాతే శిశు సంరక్షణపై దృష్టి పెట్టారు' అని అమర్ చెప్పారు. ఇంకా ఆయన దీని గురించి మరింత వివరిం చారు.'శిశు సంరక్షణను మూడు దశలు గావిభజించాలి. మొదటి 28 రోజులు అత్యంత కీలక దశ. దీనిని క్రిటికల్ కేర్ అంటాం. ఆ తరువాత బిడ్డకి ఏడాది వయసు వచ్చేవరకు రెండో దశ. ఇక ఐదేళ్ల వరకు సంరక్షించడం మూడో దశ. మాప్రయత్నాలు మొదటి దశలోనే అద్భుత విజయాలు సాధించాయి. ప్రాథమిక దశలో బిడ్డల ఆరోగ్యాన్ని కీలకంగా సంరక్షిస్తే మరణాల రేటుని గణనీయంగా తగ్గించవచ్చు. అలాగే జన్యుపరమైన గుండె వ్యాధుల వంటి సమస్యలకి తక్షణమే పరిష్కారం చూపాం. ప్రతి ప్రసూతి ఆస్పత్రిలో న్యూ బోర్న్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ అమలు చేశాం. దీని ద్వారా జన్యు లోపాలను ముందుగానే గుర్తించగలుగుతున్నాం. చికిత్స అందిస్తున్నాం. దీని కోసం 'హృదయం ప్రాజెక్టు (2017 ఆగష్టు నుండి) సమర్థవంతంగా అమలవుతోంది. ఈ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారుల సంఖ్య ఇప్పటివరకు 8,450కి చేరింది. దీంతో గుండె సంబంధిత మరణాలను 41 శాతానికి తగ్గించాం. అలాగే 'మాతృ యానం' పథకం ద్వారా ప్రసవానంతర తల్లి-శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఉచిత రవాణా దగ్గర నుండి, గిరిజన-తీర ప్రాంతాల్లో నవజాత శిశువుల కోసం ఐసీయులు, అరుదైన జన్యు వ్యాధుల చికిత్స కోసం ప్రభుత్వ నిధులు అమలు చేస్తున్నాం. అలాగే ప్రతి శిశువు జీవితంలో తొలి 1000 రోజుల్లో పోషణ, మానసిక, ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింద'ని డాక్టర్ అమర్ చెప్పారు. పల్లెలు, పట్టణాలు తేడాలేకుండా మరణాల రేటు తగ్గించేందుకు కేరళ కృషి చేస్తోంది. గిరిజన, తీర ప్రాంతాల్లో కూడా నవజాత శిశువుల కోసం అక్కడ ఐసీయులు ఏర్పాటు చేశారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఈ గణాంకాలను ఒకసారి పరిశీలిద్దాం. ఉత్తరప్రదేశ్ (37), దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనా డు(12), కర్నాటక(14), తెలంగాణ(18), ఆంధ్రప్రదేశ్(19)గా నమోదైంది. అలాగే గ్రామీణ-పట్టణ ప్రాంతాల తేడాలు లేకుండా సమాన స్థాయి ఐఎంఆర్‌ని సాధించిన ఏకైక రాష్ట్రంగా కేరళ నిలిచిందని నివేదిక పేర్కొంది.

## అంతా స్వయం కృతాపరాధమే!

ఖాట్మాండు: నేపాల్.. ప్రపంచంలో ఏకైక హిందూ దేశం. రాచరికం నుంచి ప్రజాస్వామ్యంగా పరిణామం చెందినా ఇప్పటికీ అక్కడ సుస్థిర ప్రభుత్వం లేదు. కేవలం 3.5 కోట్ల జనాభాకు సుస్థిర పాలన అందించడంలో అక్కడి నేతలు విఫలమవుతున్నారు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకుంటున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇక వీరి పిల్లలు వేసే వేషాలు మామూలుగా ఉండడం లేదు. తమ తల్లిదండ్రుల సంపాదించిన సొమ్ముతో విదేశాల్లో విలాసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా చెలరేగిన ఆందోళనలు ఆ దేశ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. జనరేషన్ జెడ్ (జెన్ జెడ్) నేతృత్వంలో మొదలైన ఈ పోరాటం, అవినీతి, ఆర్థిక అసమానతలపై దృష్టి సారించడంతో ప్రభుత్వాన్ని కూల్చివేసింది. సోషల్ మీడియా నిషేధం ఈ తిరుగు బాటుకు ఊపందుకునేలా చేసింది, ఫలితంగా ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. ఈ సంఘటనలు యువత ఆగ్రహాన్ని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, సామాజిక మార్పు అవసరాన్ని సూచిస్తున్నా యి.నేపాల్‌లో యువత నిరుద్యోగం ఒక ప్రధాన సమస్యగా మారింది. 15?24 సంవత్సరాల దాటిన యువతలో 20.8% మంది నిరుద్యోగులుగా ఉన్నారు, ఇది వారిని విదేశాలకు వలసలు వెళ్లేలా చేస్తోంది. దేశంలో చేరుకున్న వార్షిక ఆదాయం సగటున 1,400 డాలర్లు మాత్రమే, 20% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాజకీయ నేతల కుటుంబాలు విలాసవంతమైన జీవితాలు గడపడం యువతలో ఆగ్రహాన్ని రేకెత్తిం చింది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదికల ప్రకారం, నేపాల్ ఆసియాలో అవినీతి ఎక్కువగా ఉన్న దేశాల్లో ఒకటి. ఈ అసమాన తలు యువతను రోధాలకు దూరం చేసి, పొలిటికల్ 'నెపో కిడ్స్' (నెపోటిజం పిల్లలు)పై దృష్టి పెట్టేలా మార్చాయి.గత వారాల్లో, సోషల్ మీడియాలో 'నెపో కిడ్స్' ట్రెండ్ వైరల్ అయింది. ఇది రాజకీయ నేతల పిల్లల విలాస జీవనశైలిని టార్గెట్ చేసింది. మాజీ మంత్రి కుమార్తె శ్రింఖల ఖటీవాడ, మాజీ ప్రధాని కోడలు శివానా శ్రేష్ఠ, ప్రచండ మనవరాలు స్మితా దహాల్ వంటి వారి ఖరీదైన దుస్తులు, విదేశీ పర్యాటనలు, లగ్జరీ వస్తువులు ఎక్స్‌పోజ్ అయ్యాయి. చఔవజూనీఃజీఎతివబఔవజూజీశ్రీ హ్యాష్‌ట్యాగ్ మిలియన్ల వ్యూస్ సాధించింది, ఇది యువత ఆగ్రహాన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చింది. ఈ క్యాంపెయిన్ టిక్‌టాక్, ఇన్‌స్టాగామ్, ఎక్స్ వంటి సైట్లలో వ్యాపించి, సామాన్య ప్రజల బాధలతో పోల్చి సెటైర్‌లు, వీడియోలు సృష్టించింది. దీని పరిణామంగా, కొందరు తమ అకౌంట్లు మూసివేశారు, మరికొందరు ఆన్‌లైన్ యాక్టివిటీ ఆపేశారు.మీడియా నిషేధం (26 ప్లాట్‌ఫారమ్‌లపై) ఈ ట్రెండ్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యగా కనిపించింది. కానీ ఇది యువతను రోధాలకు దారి తీసింది. సెప్టెంబర్ 8న కాఠ్మండూలో మొదలైన నిరసనలు పార్లమెంట్ భవనంపై దాడులు, మంత్రుల ఇళ్లపై దాడులుగా మారాయి. పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బులెట్లు, లైవ్ ఫైరింగ్ ఉపయోగించడంతో 19?31 మంది మరణించారు, వేలాది మంది గాయపడ్డారు. ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించి, కర్ఫ్యూ విధించింది, ఇది హింసను మరింత పెంచింది. ఈ ఘటనలు యువత ఆందోళనలను అవినీతి వ్యతిరేక పోరాటంగా మాత్రమే కాకుండా, ప్రభుత్వ దమనపరమైన విధానాలపై తిరుగుబాటుగా మార్చాయి.హింసాత్మక ఆందోళనలు ప్రధాని కేపీ శర్మ ఓలీని రాజీనామా చేయించాయి. ఇది దశాబ్దాల్లో అరుదైన మార్పును తీసుకొచ్చింది. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మధ్యవర్తిత్వం చేస్తూ, యువత నేతలతో చర్చలు జరుపుతున్నారు.

# అస్తవ్యస్థమవుతున్న వాటర్ సైకిల్ !

**- వరదలు, కరువు మధ్య ఊగిసలాట**
**- ఆరేళ్ళ నుండి పెరుగుతున్న అసమానతలపై డబ్ల్యుఎంఓ**
**- నివేదిక ఆందోళన**



జెనీవా : ప్రపంచ నీటి చక్రం (వాటర్ సైకిల్) రాన్రానూ అస్తవ్యస్థంగా, విపరీతంగా తయారవుతోందని, ఒకపక్క భారీ వరదలు, మరోపక్క తీవ్రమైన కరువు మధ్య ఊగిసలాడుతోందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యుఎంఓ) గురువారం విడుదల చేసిన కొత్త నివేదిక పేర్కొంది. డబ్ల్యుఎంఓ సభ్య దేశాలు, అంతర్జాతీయ హైడ్రలాజికల్ మోడలింగ్ వ్యవస్థలు, ఉపగ్రహాలు పంపిన సమాచారం ప్రాతిపదికన ఈ నివేదికను రూపొందించారు. ఆర్థికవ్యవస్థలు, పర్యావరణ వ్యవస్థలు, సమాజాలపై అధిక వర్షపాతం, అసలు వర్షాలే లేకపోవడం రెండూ కూడా తీవ్రమైన ప్రభావాన్నే కనబరుస్తాయని స్టేట్ ఆఫ్ గ్లోబల్ వాటర్ రీసోర్సెస్ 2024 నివేదిక పేర్కొంది. ప్రపంచంలోని నదీ పరీవాహక ప్రాంతాల్లో మూడో వంతు ప్రాంతాలు మాత్రమే గతేడాది సాధారణ పరిస్థితులను కలిగివున్నాయని పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో అయితే అతి లేదా కరువు పరిస్థితులను చవి చూశాయని తెలిపింది. అత్యంత స్పష్టంగా వున్న ఈ అసమానతలు వరుసగా ఆరేళ్ళనుండి కొనసాగుతుండడం ఆందోళనకరం. ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో హిమనదాలు విపరీతంగా కరిగిపోతున్నాయి. ఇలా జరగడం గతేడాది వరుసగా మూడో ఏడాదని డబ్ల్యుఎంఓ నివేదిక పేర్కొంది. ఇక ప్రాంతాల వారీగా చూసినట్లైతే అమెజాన్ పరీవాహక ప్రాంతం, దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, అలాగే దక్షిణాఫ్రికాలోని కొన్ని భాగాలు తీవ్ర కరువు గుప్పిట అల్లాడుతున్నాయి. దీనికి విరుద్ధంగా, సెంట్రల్, పశ్చిమ, తూర్పు ఆఫ్రికా ప్రాంతాలు, ఆసియాలోని కొన్ని ప్రాంతాలు సెంట్రల్‌యూరప్‌ల్లో సాధారణం కన్నా అత్యంత ఎక్కువగా వర్షపాతాలు నమోదయ్యాయి. మన సమాజాలను నిలిపివుంచది, మన ఆర్థిక వ్యవస్థలకు ఊతమిచ్చేది, మన పర్యావ రణ వ్యవస్థలకు ప్రాణాధారమైనది నీరే, అటువంటి జలవనరులే ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. జలసంబంధ ప్రమాదాలు, ముప్పు పెరుగుతోంది, ప్రజల జీవితాలను, జీవనోపాధులను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని డబ్ల్యుఎంఓ సెక్రటరీ జనరల్ సెలెస్టె సాలో వ్యాఖ్యానించారు. నీటి కొరత ఇంకా పెచ్చరిల్లే ప్రమాదముందని నివేదిక హెచ్చరించింది. ఇప్పటికే 360కోట్ల మంది ప్రజలు ఏడాదిలో ఒక నెలన్నా సరిపడా నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది. 2050 నాటికి ఈ సంఖ్య 500కోట్లకు చేరే ప్రమాదముందని హెచ్చరించింది.

# పోరాటాలకు సిద్ధమౌతున్న వైసీపీ

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త పోరాటాలకు సిద్ధం అవుతోంది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని తప్పుపడుతూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి రెడీ అవుతోంది. ఈ విషయంలో ఇతర రాజకీయ పక్షాల సహకారం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు తమతో కలిసి రావాలని కోరారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడే పునాదుల స్థాయిలో ఉన్న భవనాలను చూపించి.. ఇదేనా మెడికల్ కాలేజీలు అంటూ టిడిపి ప్రశ్నిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం నేతలు పెద్దగా మాట్లాడడం లేదు. ఒకరిద్దరు తప్పిస్తే గట్టిగా రిప్లై ఇవ్వలేకపో తున్నారు. దీనిపై విమర్శలు రావడంతో అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి రోజా ఈ అంశంపై మాట్లాడడం విశేషం. కొద్దిరోజులుగా రోజా కనిపించడం లేదు. ఆమె అరెస్టు ఉంటుందని అంతటా ప్రచారం జరిగింది. వైసిపి హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వ ఆరోపణ. దీనిపై విజిలెన్స్ విచారణ కూడా ప్రారంభం అయింది. పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్ విచారణలో తేలింది. ఈ క్రమంలో అప్పటి మంత్రిగా వ్యవహరించిన రోజాతో పాటు శాప్ చైర్మన్గా ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి సైతం ఈ కుంభకోణంలో హస్తం ఉందని విజిలెన్స్ విచారణలో తేలినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ లో ఖచ్చితంగా మాజీ మంత్రి రోజా అరెస్టు జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అప్పటినుంచి రోజా సైతం వ్యూహాత్మకంగా సైలెంట్ అయ్యారు. అయితే ఇప్పుడు మెడికల్ కాలేజీల విషయంలో ఏకంగా హోంమంత్రి వంగలపూడి అనిత పై విరుచుకుపడ్డారు రోజా. తద్వారా తన అరెస్టు విషయంలో భయపడడం లేదని తెలుస్తోంది. తనను అరెస్టు చేస్తే సానుభూతి వర్కౌట్ అవుతుందని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే గట్టి వాయిస్ తోనే రోజా ఇప్పుడు ముందుకు వచ్చారు.జగన్మోహన్ రెడ్డిక్యాబినెట్లో మంత్రిగా వ్యవహరించారు రోజా. ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 2024 డిసెంబర్లో ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. అయితే అప్పట్లో ఆ క్రీడా పోటీలపై అనేక రకాల విమర్శలు వచ్చాయి. వాలంటీర్లే ఎంపైర్లుగా మారగా.. వైసీపీ సానుభూతిపరులతో క్రీడా పోటీలు నిర్వహించి పెద్ద ఎత్తున నిధులను పక్కదారి పట్టించారన్న విమర్శ ఉంది. నాసిరకం క్రీడా పరికరాలను అందించి భారీగా నిధులు గోల్మాల్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. అయితే దీనిపై అన్ని జిల్లాల నుంచి విజిలెన్స్ విచారణ జరిగింది. మాజీ మంత్రి రోజాతో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని అరెస్టు చేస్తారని టాక్ నడిచింది.

# కేరళ లౌకిక వారసత్వాన్ని బలోపేతం చేద్దాం!



ఏటా జరిగే శబరిమల యాత్ర.. భక్తికి, క్రమశిక్షణకు, సహోదర త్వానికి ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలంగా గుర్తింపు పొందినది. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు 70వ వార్షికోత్సవం (ప్లాటినం జూబిలీ) సందర్భాన్ని పురస్కరించుకుని 'అంతర్జాతీయ అయ్యప్ప సంగమం' నిర్వహించాలని, తద్వారా విశ్వజనీన విజ్ఞాపనకు, కేరళ లౌకిక వారసత్వాన్ని బలోపేతం చేసేందుకు పూనుకోవాలని నిర్ణయించారు. శబరిమల కేవలం ఒక దేవళం కాదు. కేరళ రాష్ట్ర సామాజిక సాంస్కృతిక సమ్మిళిత తత్వానికి చిహ్నం. వారాల తరబడి దీక్షబూని స్వయం క్రమశిక్షణకు కట్టుబడి సమత్వ భావన, సమిష్టి ఆధ్యాత్మిక చింతనతో కులమతాలకు అతీతంగా లక్షలాది మంది యాత్రికులు ఈ పవిత్ర శిఖరాన్ని అధిరోహించడానికి వస్తుంటారు. అయ్యప్పస్వామి ముస్లిం సహచరుడు వావర్ నాడా ను మార్గం మధ్యలో కొలుచుకుంటారు. తద్వారా మతాతీత సామరస్యాన్ని చాటుకుంటారు. మార్గం మధ్యలోనే చారిత్రక ప్రాధాన్యత కలిగిన అర్థంకళ్ చర్చిని కూడా సందర్శిస్తారు.

శబరిమల దేవళంలో నిత్యం 'హరివరాసనమ్' అన్న భక్తి గీతం వినిపిస్తూ ఉంటుంది. ఇది కూడా సమత్వానికి ప్రతీకయే. ఈ పాటను స్వరపరిచింది ఫక్తు నాస్తికవాది, కమ్యూనిస్టు అయిన జి. దేవరాజన్. ఈ పాట పాడింది జన్మత: క్రైస్తవుడయిన అత్యద్భుత గాయకుడు కె.జె. ఏసుదాసు. ఇవన్నీ శబరిమల ఆలయానికి ఉన్న లౌకిక, సామరస్య, సమ్మిళిత వారసత్వాన్ని ఎత్తిచూపుతాయి. భక్తిని మతంతో ముడిపెట్టని దేవాలయం శబరిమల.ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు చిరకాలంగా కొనసాగుతూ వస్తున్న ఈ లౌకిక సంప్రదాయాన్ని పునరుద్ధాటిస్తూ రజతోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. శబరిమల ఆలయంలో 'తత్వమసి' అన్న సూక్తం చెక్కబడి ఉంటుంది. దీని అర్థం నువ్వే నేను అని. ఎవరూ పరాయి కాదన్న భావనకు శబరిమల సంకేతం. కానీ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు దేవస్థానం బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వ్యకిరేకిస్తున్నాయి. మతతత్వ శక్తులు ఆధిపత్యం వహిస్తున్న 'శబరిమల కర్మ సమితి' సెప్టెంబర్ 22న పంజలంలో 'విశ్వాస సంగమం' పేరిట ఒక కార్యక్రమం నిర్వహించాలని భావించింది. చారిత్రకంగా ఒక ఐక్యతా కేంద్రంగా విలసిల్లుతున్న శబరిమలలో మతతత్వ ధోరణులను చొప్పించేందుకు చేస్తున్న ప్రయత్నమే ఇది.భక్తులకు, మతతత్వ శక్తులకు మధ్య ఉన్న భేదాన్ని గుర్తించాల్సిన తరుణమిది. భక్తులు క్రమశిక్షణతో నైతిక బలాన్ని సమానత్వ, సహోదర స్వభావాన్ని ఆశిస్తారు. మతతత్వ శక్తులు మత విశ్వాసాలను సంకుచిత రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటాయి. మత విశ్వాసులు సదా సంస్కరణలు, ప్రగతిశీల భావాల వైపే నిలవడం కేరళ చరిత్ర. శ్రీనారాయణ గురు, అయ్యంకాళి వంటి సంస్కర్తలు సమాజంలో మత సంప్రదాయాల్లో సంస్కరణలు తీసుకురావడానికి పోరాటం చేశారు. ఆ పోరాటాలు సమానత్వం, సామాజిక మార్పు, విముక్తి కోసం ఉద్దేశించినవే. 'అంతర్జాతీయ అయ్యప్ప సంగమం' కూడా ఆ సంస్కరణవాద సంప్రదాయాలను ముందుకు తీసుకుపోవాలి. శబరిమల సంతరించుకున్న లౌకిక లక్షణాలు, శతాబ్దాల తరబడి సాగిన చర్చోప చర్చలు సంస్కరణలు, పోరాటాల ఫలితమే.

ఈ సంస్కరణలు సమాజం నుండి ఉద్భవించినవే. కులాధిపత్యం, మతతత్వ ధోరణులు బలహీన పడాలంటే ఇలాంటి సంస్కరణలు అవసరం, ఆవశ్యకం అని వామపక్షాల నిశ్చితాభిప్రాయం. అందుకే సంగమం పేరిట మతతత్వ ధోరణులను వ్యాప్తి చేసే వైఖరులను నిలవరించాలి. బిజెపి దాని అనుబంధ సంస్థలు శబరిమలను రాజకీయ లబ్ధి కోసం సాధనంగా వాడుకోవాలని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నాయి. సంస్కరణలను మత విశ్వాసం మీద దాడిగా చిత్రీకరించి ప్రచారం చెయ్యడానికి తెగబడ్డాయి. శబరిమల మతతత్వ శక్తులకు ఎన్నడూ నెలవు కాదు. వివిధ కుల మతాలకు చెందిన వారిని అందరినీ కలుపుకునే సంప్రదాయం శబరిమల ఆలయానిది. ఏకపక్ష ధోరణులు, కథనాలను తిరస్కరిస్తూ వచ్చిన చరిత్ర ఈ ఆలయానిది.

మతాన్ని విమర్శించే సిపిఐ(యం) పార్టీ దేవస్థానం బోర్డు నిర్ణయాలలో అనవసరంగా జోక్యం చేసుకుంటోందన్న ప్రచారాన్ని మతతత్వ శక్తులు లంకించుకున్నాయి. కమ్యూనిస్టులు సమాజంలోని ప్రతి అంశాన్ని మెరుగైన భవిష్యత్ కోసం అన్ని కోణాల నుండి తులనాత్మకంగా అధ్యయనం చేస్తారు. మతాన్ని కూడా సమాజంలో అంతర్భాంగానే పరిగణిస్తారు. మతం అనేది అణచివేతకు గురైన జీవి నిట్టూర్పు. అది ప్రజల పాలిట మత్తు మందు అంటాడు మార్క్స్. అణగారిన ప్రజానీకం తమ కష్టనష్టాలను మరిచిపోయేందుకు మతాన్ని ఆశ్రయిస్తారన్నది మార్క్స్ భావన.

బాధలను, గాయాలను మరిచిపోవడానికి వైద్యులు ఇచ్చే మత్తు మందు వంటిదే మతం. అంతర్జాతీయ అయ్యప్ప సంగమం శబరిమల అభివృద్ధి ప్రాజెక్టులు, విమానాశ్రయ నిర్మాణం వంటి అనేక అంశాలు చర్చించే వేదిక. కేరళ ప్రజాక్షేత్రంలో మతతత్వ, విచ్ఛిన్న శక్తులకు తావు లేదని స్పష్టం చేసే రాజకీయ ప్రకటన. లౌకికతత్వం అనేది రాజ్యాంగ అమూర్త భావన కాదని, కేరళ యాత్రా సంప్రదాయాలలో అంతర్భాగంగా కొనసాగతున్న సజీవ కార్యాచరణ అని విస్పష్టంగా తెలియచెప్పే వేదిక.

# అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,తెలంగాణ దిశ :**ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి రిజిస్టర్లు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని విధులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించా రు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల మధ్యాహ్న భోజన నాణ్యత తరగతి గదులు రిజిస్టర్లు పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యనుఅందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం శుద్ధమైన త్రాగునీటిని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. వెంకటాపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ పై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల కొండ



పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది నానుడి. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా? అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే.. మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోంది. అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు.

కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలోని ఇడి, సిబిఐ లాంటి సంస్థలు ప్రతిపక్షాలపై తరచూ అక్రమ కేసులు పెట్టడం, పలు రాష్ట్ర ప్రభుత్వాలు బుల్‌డోజర్ న్యాయం పేరుతో అడ్డగోలుగా వ్యవహరించడం, కొన్నిసార్లు కావాలనే ప్రతిపక్షాలపై వేధింపులకు పాల్పడటం.. లాంటి చర్యలు న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం, గతంలో సివిల్ తగాదాగా ఉన్న చెక్‌బౌన్స్‌ను క్రిమినల్ కేసుగా మార్చడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశించాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. 'పరివార్' సిద్ధాంతాలను వ్యతిరేకిస్తారని అనుమానం వుంటే ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయవ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటునందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది.

# డైవర్షన్ పాలిటిక్స్...

**విజయవాడ,తెలంగాణ దిశ :**ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీనుంచి వస్తున్న కారణాలు..కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకుఅంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టిం ది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలి చింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది.

# వైసీపీకి దూరంగా మేకపాటి



**నెల్లూరు,,తెలంగాణ దిశ :** జగన్మోహన్ రెడ్డికి మరో సీనియర్ షాక్ ఇవ్వబోతున్నారా? పార్టీకి గుడ్ బై చెబుతారా? పార్టీలో పరిస్థితులపై మనస్థాపంతో ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నెల్లూరు జిల్లా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2024 ఎన్నికల కు ముందు చాలామంది సీనియర్లు పార్టీని వీడారు. ఎన్నికల అనంతరం అదే జిల్లాకు చెందిన వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి నెల్లూరులో పరిస్థితి మరింత తీసికట్టు గా మారింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని అనుభవించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ జాడలేకుండా పోయింది. కాకాని గోవర్ధన్ రెడ్డి ఉన్న పరిస్థితుల్లో ఏమంత ఆశాజనకం కనిపించడం లేదు. ఇటువంటి తరుణంలో సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈరోజు సంచలన వ్యాఖ్యలు చేశారు.వైయస్సార్ కుటుంబానికి అత్యంత విధేయుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి . అటు తర్వాత జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారు కూడా. ఎంపీగా కూడా ఆయనకు అవకాశం దక్కింది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా మెలిగారు.. ఎంతో 2019లో గెలిచిన మేకపాటి గౌతం రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఐటీతో పాటు పరిశ్రమల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. గౌతమ్ రెడ్డి ఆ శాఖలో తనదైన మార్క్ చూపించారు. కానీ అకాల మరణంతో మేకపాటి కుటుంబంలో విషాదం అలముకుంది. మేకపాటి రెండో కుమారుడు ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో గెలిచారు. కానీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో రెండు చోట్ల మేకపాటి కుటుంబానికి అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే రెండింత ఆ కుటుంబ సభ్యులకు అపజయం ఎదురయింది. అయితే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతో మేకపాటి రాజమోహన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకానొక సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని కూడా టాక్ నడిచింది. కానీ ఇన్నాళ్లకు ఆయన నోటి నుంచి అసంతృప్తి మాటలు రావడం హాట్ టాపిక్ అవుతోంది. తాజాగా మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు రాజమోహన్ రెడ్డి. జగన్ చుట్టూ భజన పరులు ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదనతో అన్నారు. జగన్ చుట్టూ కోటరీ ఉందన్నట్టు మాట్లాడారు. జగన్ సైతం భజన పరులకే నమ్ముతున్నారని అభిప్రాయంతో మాట్లాడారు. అయితే ఇదివరకే జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, పార్టీలో నెంబర్ 2 గా ఎదిగిన విజయసాయి రెడ్డి సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఆయన మాదిరిగానే రాజమోహన్ రెడ్డి అలానే మాట్లాడుతుండడంతో చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పుడు భజనపరులు అన్న పదం మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ను ఉద్దేశించి చేసినదా అన్న అనుమానం కలుగుతోంది. నిన్ననే అనిల్ కుమార్ యాదవ్ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేశారు. మాజీమంత్రి జోగి రమేష్ అరెస్ట్ పై మాట్లాడారు.

# అప్పులతో సాగేదెలా..?

**విజయవాడ,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.

# పెరిగిన గుడ్డు ధర


## రైతుకు దక్కుతున్నది రూ.5.80 మాత్రమే
## తగ్గిన ఉత్పత్తితో పెరిగిన డిమాండ్

**రాజమహేంద్రవరం,తెలంగాణ దిశ :** గుడ్డు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ మాసంలో అత్యధిక మంది శాకాహారమే తీసుకుంటారు. అయినా, కోడిగుడ్డుకు రిటైల్ మార్కెట్లో రూ.7 ధర పలుకుతోంది. అయితే, రైతులకు మాత్రం రూ.5.80 మాత్రమే దక్కుతోతంది. గత ఏడాది కంటే 30 పైసలు పెరిగినా గిట్టుబాటు కావడం లేదని రైతులు చెప్తున్నారు. కోళ్ల మేత ఖర్చులు పెరగడమే ఇందుకు కారణమని అంటున్నారు. చలి తీవ్రత పెరిగే కొద్దీ గుడ్డు ధర పెరిగే అవకాశం ఉందని పౌల్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటి వరకు వివిధ రకాల వైరస్‌లతో సతమతమైన కోళ్ల పరిశ్రమకు సంక్రాంతి వరకు మంచి రోజులు ఉంటాయని కోళ్ల రైతులు ఆశిస్తున్నారు. స్థానికంగా వినియోగం తగ్గినా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుండడంతో డిమాండ్ నెలకొంది. ఉత్తరాది రాష్ట్రంలో చలి కాలంలో కోడిగుడ్డు అధికంగా తింటారు. దీంతో, ఇక్కడి నుంచి 70 శాతం గుడ్డు ఎగుమతులు జరుగుతున్నాయి. పెరవలి మండలం నుంచే రోజుకు 100 నుంచి 150 లారీల గుడ్లు ఎగుమతి అవుతున్నాయి. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో పౌల్ట్రీ పరిశ్రమ నష్టాల్లో ఉండడంతో రైతులు కొత్త బ్యాచ్‌లు వేయలేదు. దీంతో, ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయం తర్వాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది.

సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉండగా, గతంలో 1.10 కోట్ల గుడ్డు ఉత్పత్తి జరిగేది. ప్రస్తుతం కొన్ని ఫారాలు మూతపడడంతో ఉత్పత్తి 70 లక్షలకు పరిమితమైంది. స్థానిక మార్కెట్లో 30 శాతం వినియోగిస్తుండగా, 70 శాతం గుడ్లు ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి.

రైతుకు అంతంత మాత్రమే: కోళ్లకు వినియోగించే మేత, దాణా ఖర్చులు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18 వేల నుంచి రూ.25 వేలు, సోయా రూ.50 వేల నుంచి రూ.80 వేలకు పెరిగింది. గుడ్డు ధర కనీసం రూ.6 లభిస్తే నష్టాల నుంచి కొంతమేర కోలుకోగలమని రైతులు చెబుతున్నారు. గుడ్లు పెట్టే కోళ్లను ఆరు నెలల పెంపకం అనంతరం మరో ఆరు నెలలు గుడ్ల ఉత్పత్తి జరుగుతుంది. ఏడాది అనంతరం కొత్త బ్యాచ్‌లు వేయడం పరిపాటి. ఈ ఏడాది జనవరిలో కొత్త బ్యాచ్‌లు వేయకపోవడం, గత ఏడాది వేసిన బ్యాచ్‌లను మేలో కోతకు తరలించడంతో గుడ్లు పెట్టే కోళ్ల కొరత నెలకొంది.

# మారనున్న పులికాట్ సరస్సు



**తిరుపతి,తెలంగాణ దిశ :** తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సును ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చే సైబీరియన్ ఫ్లెమింగో పక్షులకు.. ఇది శాశ్వత నివాసంగా మారడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు.తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు దశ మారనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ సరస్సు ఉప్పునీటికే కాకుండా.. వేల కిలో మీటర్ల దూరం ప్రయాణించి వచ్చే సైబీరియన్ పక్షులకు చాలా ఫేమస్. ఏటా శీతకాలంలో పులికాట్ సరస్సుకు విదేశీ అతిథులు ఫ్లెమింగో పక్షులు రాకమొదలైంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మూడు రోజుల పాటు ఫ్లెమింగో ఫెస్టివల్ జరగనుంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నారు. అయితే ఈ ఫ్లెమింగో పక్షులు కేవలం శీతకాలంలోనే కాదు.. ఇకపై ఏడాదంతా పక్షి ప్రేమికులకు కనువిందు చేయనున్నాయి. ఈ మేరకు పులికాట్ సరస్సును వాటికి శాశ్వత నివాసంగా మల్చడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తామన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.పులికాట్ సరస్సుకు శీతకాలం అతిథుల రాక మొదలైందని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న ఫ్లెమింగోలు మనందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు పులికాట్ పరిసరాల్లో ఈ ఫ్లెమింగో పక్షులు ఉంటాయని.. అందుకే ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి 7-8 లక్షల మంది పక్షి ప్రేమికులు రానున్నట్లు తెలిపారు. ఇది ఫ్లెమింగోలతో ప్రజలకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. అందరూ ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఈ ఫ్లెమింగోలు.. జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు.. మన ఆతిథ్యం నచ్చిందో ఏమో, ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయి. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా.. ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నాం. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా.. ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫొటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం" అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.ఇటీవల మొంథా తుఫాన్ ఎంత విధ్వంసం సృష్టించిందో తెలిసిందే. అయితే ఈ తుఫాన్ ప్రారంభానికి ముందే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా.. అటవీ శాఖ ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు.

### యూపిలో పట్టాలు దాటుతుండగా ఘోరం

## రైలు ఢీకొని నలుగురు యాత్రికుల దుర్మరణం

లక్నో ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మిర్జాపుర్‌లో రైల్వే పట్టాలు దాటుతున్న యాత్రికులను ఓ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. కార్తిక పౌర్ణమి నేపథ్యంలో యాత్రికులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

యాత్రికులు చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చునార్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం వారు ప్లాట్‌ఫాం వైపు దిగకుండా మరోవైపు ఉన్న పట్టాలపై దిగారు. అక్కడి నుంచి ఎదురుగా ఉన్న ప్లాట్‌ఫాం పైకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ట్రాక్ పైకి వచ్చిన హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# కర్నూలుకు క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్...




**కర్నూలు,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. క్లీన్ ఎనర్జీ (శుద్ధ ఇంధనం) రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగంలో ఏపీని హబ్‌గామార్చాలని ప్రణాళికలు రచిస్తోంది.ఈ క్రమంలోనే కీలక అడుగు పడింది. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఇఅ) రూ.7,500 కోట్ల నిధులను మంజూరు చేసింది. రూ.9,9010 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తి.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్ఈసీ 7500 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఒక ప్రైవేట్ రంగ ప్రాజెక్టుకు ఆర్ఈసీ ఈ స్థాయిలో నిధులు ఇవ్వడం ఇదే తొలిసారని అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ ప్రాజెక్టును బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ప్రారంభించిన ఎవ్రెన్ సంస్థ చేపట్టనుంది. మరోవైపు ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల లండన్‌లో పర్యటించారు. ఆగస్టు నెలలో లండన్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీతోనారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. మరోవైపు బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రపంచంలోని అతిపెద్ద ఆల్టర్నేటివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ మేనేజర్లలో ఒకటి. బ్రూక్ ఫీల్డ్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 46 ఉచి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ, 200 ఉచి పైప్‌లైన్ సామర్థ్యం కలిగి ఉంది.మరోవైపు కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది. అలాగే కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది. 2025-2030 సంవత్సరాల మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తించనుంది

# మరికొంత తగ్గిన బంగారం వెండి




**హైదరాబాద్,తెలంగాణదిశ :**డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారంధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

# సినిమా..

## తల్లి మూవీ రీమేక్ చేస్తున్న జాన్వీ కపూర్..!




అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. అయితే ఈ అమ్మడికి ఇప్పటి వరకు ఒక్కపెద్ద హిట్ కూడా రాలేదు. సినిమాల కన్నా గ్లామర్ షోతోనే జాన్వీ ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. టాలీవుడ్‌కి దేవర చిత్రంతో ఎంట్రీ ఇవ్వగా, ఇప్పుడు రామ్ చరణ్‌తో పెద్ది అనే మూవీ చేస్తుంది. ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకుంది జాన్వీ కపూర్. మరోవైపు తన తల్లి నటించిన చిత్రాన్ని జాన్వీ కపూర్ రీమేక్ చేయనుందట. ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. నాలుగు దశాబ్దాల క్రితం శ్రీదేవి హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ చిత్రం 'చాల్‌బాజ్' . 1989లో విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రం శ్రీదేవికి కెరీర్‌లో మైలురాయి అయ్యింది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో శ్రీదేవి ద్విపాత్రాభినయం చేయగా, ఆమెతో పాటు రజనీకాంత్, సన్నీ డియోల్ కీలక పాత్రల్లో నటించారు. కామెడీ, యాక్షన్, ఎమోషన్స్ అన్నీ కలగలసిన ఈ చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు అందుకుంది. ఈ సినిమా రీమేక్ పై పనులు మొదలైనట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. ఇందులో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నారని సోషల్ మీడియాలో కథనాలు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్టు ఫైనల్ స్టేజ్‌లో ఉండగా, అధికారిక ప్రకటన ఈనెలాఖరులో వెలువడే అవకాశం ఉందని సమాచారం. తల్లి నటించిన చిత్రాల్లో తనకు 'ఛాల్‌బాజ్' మూవీనే ఇష్టమని పలు ఇంటర్వ్యూలలో చెప్పిన జాన్వీ, ఇప్పుడు అదే సినిమాలో నటించేఅవకాశం రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని సన్నిహి తులు చెబుతున్నారు. అయితే, ఈ రీమేక్ కథలో మార్పులు చేస్తారా? మౌలికంగా అదే ఫార్మాట్ కొనసాగుతుందా? దర్శకుడు ఎవరు? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. పాత తరానికి జ్ఞాపకాలని అందిస్తూ , కొత్త తరానికి నూతన అనుభూతి ఇచ్చేలా ఈ రీమేక్ ఉంటుందని అంచనాలు మొదలయ్యాయి. ఈ వార్తలపై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## రాంచరణ్ నయా ప్లాన్ అదిరిందంతే..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

## ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ..




ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది. ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు.ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తుంది.

## యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!



షరతులచిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకా శాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు.'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.' అంటూ పేర్కొన్నది. దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

## రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది



జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా కూడా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో కూడా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వాటిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు కూడా తెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు కూడా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నాను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొంటున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను.

## దక్షిణాది హీరోలు, సౌత్ ఇండస్ట్రీపై జ్యోతిక సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి జ్యోతిక మరోసారి దక్షిణాది సినీ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక్కడి సినిమా పోస్టర్లలో హీరోయిన్లకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. పోస్టర్లలో కేవలం హీరోలు మాత్రమే కనిపిస్తారని అన్నారు. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ అంశంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బాలీవుడ్, మలయాళ చిత్ర పరిశ్రమల్లో తనకు లభించిన గౌరవాన్ని జ్యోతిక ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హిందీలో తాను నటించిన 'సైతాన్' సినిమా పోస్టర్‌ను అజయ్ దేవగన్ తన సోషల్ మీడియాలో పంచుకున్నారని తెలిపారు.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215